**వ్యవసాయం / విత్తన సాంకేతిక పరిజ్ఞానం / సేంద్రీయ వ్యవసాయంలో**

**రెండు సంవత్సరాల డిప్లొమా మరియు**

**అగ్రికల్చరల్ ఇంజనీరింగులో మూడు సంవత్సరాల డిప్లొమా ప్రవేశము కొరకు**

# మార్గదర్శక సూత్రాలు

# 2019-20

**ధరఖాస్తు చేసుకొనుటకు ముగింపు తేది: 04-07-2019 (4.00 PM)**



**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయము**

రాజేంద్రనగర్, హైదరాబాద్ - 500 030.

# ఉపోద్ఘాతం

గ్రామాలలో నివసించే విద్యార్థులకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో మొదటగా 1989-90 విద్యా సంవత్సరములో మహబూబ్‌నగర్ జిల్లా, పాలెంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానములో వ్యవసాయ డిప్లొమా కోర్సు ప్రారంభించబడినది. 1996-97 విద్యా సంవత్సరము నుండి కరీంనగర్ జిల్లా జగిత్యాలలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానములో రెండవ వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రారంభించడమైనది. ఈ విధంగా ఇప్పటి వరకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయము ఆధ్వర్యంలో క్రింద పేర్కొనబడిన ప్రాంతాలలో రెండు సంవత్సరముల వ్యవసాయం, విత్తన సాంకేతిక పరిజ్ఞానం మరియు సేంద్రీయ వ్యవసాయంలో డిప్లొమా కోర్సులు మరియు మూడు సంవత్సరముల అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సు ప్రారంభించబడినవి.

**<u>విశ్వవిద్యాలయ పాలిటెక్నిక్‌లు</u>**

| క్రమ సంఖ్య | పాలిటెక్నిక్ | ప్రదేశము | జిల్లా | ప్రారంభించిన సంవత్సరము | సీట్ల సంఖ్య |
|---|---|---|---|---|---|
| **వ్యవసాయ పాలిటెక్నిక్‌లు (తెలుగు మీడియం మాత్రమే)** | | | | | |
| 1. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ **(కో ఎడ్యుకేషన్)** | పాలెం | నాగర్‌కర్నూల్ | 1989-90 | 20 |
| 2. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ **(కో ఎడ్యుకేషన్)** | పొలాస | జగిత్యాల | 1996-97 | 20 |
| 3. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ **(కో ఎడ్యుకేషన్)** | కంపాసాగర్ | నల్లగొండ | 2007-08 | 20 |
| 4. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ **(బాలురకు మాత్రమే)** | బసంతపూర్ | సంగారెడ్డి | 2010-11 | 20 |
| 5. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ **(కో ఎడ్యుకేషన్)** | మధిర | ఖమ్మం | 2011-12 | 20 |
| 6. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ **(బాలికలు మాత్రమే)** | జోగిపేట | సంగారెడ్డి | 2011-12 | 20 |
| 7. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ **(కో ఎడ్యుకేషన్)** | తోర్నాల | సిద్దిపేట | 2015-16 | 40 |
| 8. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ **(బాలురకు మాత్రమే)** | జమ్మికుంట | కరీంనగర్ | 2015-16 | 20 |
| 9. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ **(బాలురకు మాత్రమే)** | మాల్‌తుమ్మెద | కామారెడ్డి | 2015-16 | 20 |

**ఈ విద్యా సంవత్సరము (2019-20) అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ సిరిసిల్ల సీట్లను అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ తోర్నాలకు కేటాయించబడును.**

| క్రమ సంఖ్య | పాలిటెక్నిక్ | ప్రదేశము | జిల్లా | ప్రారంభించిన సంవత్సరము | సీట్ల సంఖ్య |
|---|---|---|---|---|---|
| **విత్తన సాంకేతిక పరిజ్ఞాన పాలిటెక్నిక్ (తెలుగు మీడియం మాత్రమే)** | | | | | |
| 1. | సీడ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ **(కో ఎడ్యుకేషన్)** | రుద్రూరు | నిజామాబాద్ | 2007-08 | 20 |
| **అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ (ఇంగ్లీష్ మీడియం మాత్రమే)** | | | | | |
| 1. | ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ **(కో ఎడ్యుకేషన్)** | రాజేంద్రనగర్ | హైదరాబాద్ | 2012-13 | 20 |

ఈ విశ్వవిద్యాలయముతో గుర్తింపు పొందిన ప్రైవేట్ వ్యవసాయం / విత్తన సాంకేతిక పరిజ్ఞానం / సేంద్రీయ వ్యవసాయం / వ్యవసాయ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్‌లు క్రింద పేర్కొనబడిన ప్రాంతాలలో ఉన్నవి.

**ప్రైవేట్ పాలిటెక్నిక్‌లు**

| క్రమ సంఖ్య | పాలిటెక్నిక్ | ప్రదేశము | జిల్లా | ప్రారంభించిన సంవత్సరము | సీట్ల సంఖ్య |
|---|---|---|---|---|---|
| **వ్యవసాయ పాలిటెక్నిక్‌లు (తెలుగు మీడియం మాత్రమే)** | | | | | |
| 1. | డా. డి. రామానాయుడు విజ్ఞానజ్యోతి అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | తునికి | మెదక్ | 2009-10 | 60 |
| 2. | సాగర్ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | చేవెళ్ళ | రంగారెడ్డి | 2011-12 | 60 |
| 3. | శివకేశవ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | నారాయణ్‌ఖేడ్ | సంగారెడ్డి | 2011-12 | 60 |
| 4. | రత్నపురి అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | తుర్కలఖానాపూర్ | సంగారెడ్డి | 2012-13 | 60 |
| 5. | మదర్‌థెరిసా అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | సత్తుపల్లి | ఖమ్మం | 2012-13 | 60 |
| 6. | బడేకోటయ్య మెమోరియల్ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | చిలుకూరు, పోలేనిగూడెం | సూర్యాపేట | 2013-14 | 60 |
| 7. | శ్రీ మాధవన్ జీ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | అశ్వరావు పేట | కొత్తగూడెం | 2013-14 | 60 |
| 8. | ఏకలవ్య సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ **(బాలురకు మాత్రమే)** | గింగుర్తి | వికారాబాద్ | 2018-19 | 60 |
| **విత్తన సాంకేతిక పరిజ్ఞాన పాలిటెక్నిక్ (తెలుగు మీడియం మాత్రమే)** | | | | | |
| 1. | డా. డి. రామానాయుడు సీడ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ | తునికి | మెదక్ | 2013-14 | 60 |

| క్రమ సంఖ్య | పాలిటెక్నిక్ | ప్రదేశము | జిల్లా | ప్రారంభించిన సంవత్సరము | సీట్ల సంఖ్య |
|---|---|---|---|---|---|
| **అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్‌లు (ఇంగ్లీష్ మీడియం మాత్రమే)** | | | | | |
| 1. | డా. డి. రామానాయుడు పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | తునికి | మెదక్ | 2013-14 | 30 |
| 2. | రత్నపురి పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | తుర్కలఖానాపూర్ | సంగారెడ్డి | 2013-14 | 30 |
| 3. | మథర్‌థెరిసా పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | సత్తుపల్లి | ఖమ్మం | 2013-14 | 30 |

**1. మొత్తం సీట్లు**

| <u>**కోర్సు**</u> | <u>**విశ్వవిద్యాలయ పాలిటెక్నిక్‌లలో సీట్లు**</u> | <u>**అనుబంధక పాలిటెక్నిక్‌లలో సీట్లు**</u> |
| --- | --- | --- |
| వ్యవసాయం | 200 | 420 |
| విత్తన సాంకేతిక పరిజ్ఞానం | 20 | 60 |
| సేంద్రీయ వ్యవసాయం | 0 | 60 |
| అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | 20 | 90 |

<u>**గమనిక:**</u> రాష్ట్రం నందు ఏ ప్రాంతములోనైనా ఈ విద్యా సంవత్సరం నుండి ప్రైవేట్ / యూనివర్సిటీ పాలిటెక్నిక్ గాని ఒకవేళ ప్రారంభించినచో, ఈ ప్రకటన ప్రకారమే అభ్యర్థులను ఎంపిక చేసుకొనబడును. ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలో సీట్లు తగ్గవచ్చును లేదా పెరగవచ్చును, అట్టి నిర్ణయాధికారము విశ్వవిద్యాలయముకు ఉన్నది.

**2. అర్హత**

**ఎ. తెలంగాణా రాష్ట్రంలోని అభ్యర్థులు వారి పది సంవత్సరముల చదువు కాలంలో ఏదైనా నాలుగు సంవత్సరములు గ్రామీణ ప్రాంతాల లోని (నాన్ మునిసిపల్ పరిధి) పాఠశాలలో చదివిన వారు మాత్రమే దరఖాస్తు చేయాలి. దీనికిగాను దరఖాస్తు ఫారానికి జతపరచబడిన ఫారం - 1 ప్రకారం వారు చదివిన పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారితో పూరించి ధృవపరచాలి (అప్‌లోడ్ చేయవలయును)**

బి. పదవ తరగతి, దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులు. పదవ తరగతి కంపార్ట్‌మెంట్‌లో ఉత్తీర్ణులైన మరియు ఇంటర్మీడియెట్ తప్పిన (ఫెయిలైన) అభ్యర్థులు కూడా ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. **ఇంటర్మీడియెట్ పాసైనవారు లేదా దానికంటే పై చదువులు చదివిన వారు అర్హులు కారు.**

సి. అభ్యర్థులు పదవతరగతి లేదా తత్సమాన పరీక్ష యందు కనీసం **5.0** గ్రేడు పాయింట్ ఏవరేజ్ (హిందీతో కలిపి) గ్రేడు పాయింట్, **యస్. సి. (SC), యస్.టి. (ST), పి. హెచ్. (PH)** అభ్యర్థులకు 4.0 గ్రేడు పాయింట్ (హిందీతో కలిపి) పొంది ఉండవలయును.

**3. ఎంపిక విధానము**

(ఎ) గ్రేడు పాయింట్ ఆవరేజ్ ప్రకారం విద్యార్థి యొక్క ఎంపిక కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా నిర్ణయించబడును.

(బి) ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులకు సమానమైన గ్రేడ్ పాయింట్ ఆవరేజ్ వస్తే వారికి సబ్జెక్టులలో వచ్చిన గ్రేడ్ పాయింట్ ప్రకారం ఈ క్రింది విధముగా అభ్యర్థుల ఎంపిక జరుపబడును.

(i) సమాన గ్రేడ్ పాయింట్ ఆవరేజ్ వచ్చినపుడు మొదట సైన్సులోను, తరువాత గణితం, ఇంగ్లీషు, తెలుగు, సోషల్ మరియు హిందీలో ఉండే గ్రేడ్ పాయింట్లను బట్టి నిర్ణయించబడును.

(ii) అప్పటికీ సమాన గ్రేడ్ పాయింట్ ఉన్నచో అభ్యర్థి యొక్క పుట్టిన తేదీని ప్రాతిపదికగా పరిగణించబడును.

**4. వయస్సు**

డిప్లొమా కోర్సులో చేరబోవు అభ్యర్థికి **31.12.2019** నాటికి 15-22 సంవత్సరముల మధ్య వయస్సు ఉండాలి. (**31.12.1997** తరువాత మరియు 31.12.2004 లోపు జన్మించినవారై ఉండాలి)

**5. రిజర్వేషన్లు**

ఎ) వెనుకబడిన తరగతుల వారికి 29 శాతం సీట్లను ఈ క్రింది విధంగా కేటాయించడమైనది

| | | | | |
|---|---|---|---|---|
| వర్గము | - | ఎ | - | 7 శాతము |
| వర్గము | - | బి | - | 10 శాతము |
| వర్గము | - | సి | - | 1 శాతము |
| వర్గము | - | డి | - | 7 శాతము |
| వర్గము | - | ఇ | - | 4 శాతము |

బి) షెడ్యూలు కులాల (SC) అభ్యర్థులకు 15 శాతం సీట్లు కేటాయించబడినవి

సి) షెడ్యూలు తెగల (ST) వారికి 6 శాతం సీట్లు కేటాయించబడినవి

డి) స్త్రీలకు 33 1/3 శాతం సీట్లు కేటాయించబడినవి

ఇ) స్వాభావికమైన అంగవైకల్యము (Physically Challenged) కల వారికి కేటాయించబడిన సీట్లు (3 శాతం). డిప్లొమా కోర్సులలో ప్రవేశము పొందిన అభ్యర్థులు వివిధ వ్యవసాయ పనులు చేయవలసి ఉంటుంది. ఉదాహరణకు నేలను చదును చేయుట, విత్తనము వేయుట, ఎరువులు వేయుట, కలుపు తీయుట, అంతరకృషి చేయుట, వ్యవసాయ పనిముట్ల వాడకము, పురుగు మందులను పిచికారి చేయుట, పంట కోత, పొలాల గట్టుల మీద నడుస్తూ వ్యవసాయ పనులను నిర్వహించుట, power weeder నడుపుట మొదలగునవి. **వివిధ వ్యవసాయ సంబంధమైన పనులను నిర్వహించుట పాఠ్యాంశాలలో భాగముకావుట వలన వివిధ వ్యవసాయ డిప్లొమా కోర్సులను అభ్యసించుటకు అభ్యర్థుల ఎంపిక వారి యొక్క శారీరక సామార్థ్యతను పరీక్షించుటకు వ్యవసాయ విశ్వవిద్యాలయంచే అనుభజ్ఞులైన డాక్టర్లు మరియు అధికారులచే ఒక** selection committeeని **నియమిస్తుంది. ఈ కమిటి శారీరక** అంగవైకల్యము కలిగిన **అభ్యర్థులు ఏమేరకు వ్యవసాయ పనులు నిర్వహించుటకు ప్రతిభంధకముకారో పరీక్ష (** screening test) **చేస్తుంది. ఈ విభాగము** (Physically Challenged) **అభ్యర్థి తగిన విధముగా ఉన్నారు అని భావించినచో డిప్లొమా కోర్సులలో ప్రవేశమునకు అనుమతిస్తుంది. అందువలన** Absence of any Limb అంటే (కాలుకాని, చేయికాని పూర్తిగా) లేనివారు PH quotaలో డిప్లొమా కోర్సులో ప్రవేశానికి **అర్హు లు కారు.**

ఎఫ్) Armed forces under CAP categoryలో కేటాయించబడిన సీట్లు (2 శాతం). ఈ అభ్యర్థుల ఎంపిక Sainik welfare officers, certificate verify చేసిన తరువాత, వారి సమక్షంలో ఎంపిక విధానము జరుగును.

జి) నేషనల్ కేడెట్ కార్ప్స్ (ఎన్.సి.సి.) (1 శాతం)
NCC authorities – Certificates verify చేసి priorities ప్రకారముగా merit నిర్ధారించిన తరువాత ఎంపిక విధానము NCC అధికారుల సమక్షంలో జరుగును

.

హెచ్) క్రీడలు **(రాష్ట్ర / జాతీయ / అంతర్జాతీయ స్థాయి మాత్రమే)** (0.5 శాతం)

**6. ప్రాంత ప్రాతిపదికన ప్రాంతాల వారిగా రిజర్వు చేయబడిన సీట్లు**

ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో మరియు ప్రైవేటు పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్లలో 85 శాతం సీట్లు తెలంగాణా ప్రాంతం వారికి కేటాయించబడును. మిగతా 15 శాతం సీట్లు ప్రాంతముతో సంబంధము లేకుండా కేవలం గ్రేడ్ ప్రాతిపదికన కేటాయించబడును.

**7. ఫీజులు**

(ఎ) ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో ప్రవేశార్హత పొందిన వారు డిపాజిట్ **రూ. 12,700/-** per semester చెల్లించవలెను మరియు హాస్టలు ప్రవేశము కొరకు amount వేరుగ చెల్లించవలయును.

(బి) ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో ప్రవేశార్హత పొందిన వారు రూ. **17,200/-** ఫీజులు మరియు హాస్టలు ప్రవేశము కొరకు amount వేరుగ చెల్లించవలయును.

(సి) అప్లికేషన్ ఫీజు : **Rs. 1100/-** (జనరల్)
**Rs. 600/-** (ఎస్.సి., ఎస్.టి., పి.హెచ్.)

అప్లికేషన్ ఫీజు తిరిగి వాపసు ఇవ్వబడదు (Non-Refundable).

(డి) సీటు రద్దు చేసికోనుటకు ఫీజుల వివరాలు:
**Rs. 2000/-** (జనరల్)
**Rs. 1000/-** (ఎస్.సి., ఎస్.టి., పి.హెచ్.)

**8. కోర్సు కాలపరిమితి**

ఎ) వ్యవసాయం, విత్తన సాంకేతిక పరిజ్ఞానం మరియు సేంద్రీయ వ్యవసాయం కోర్సులు రెండు సంవత్సరములుండును. ప్రతి సంవత్సరములో రెండు సెమిస్టర్లు ఉండును. మూడు సంవత్సరముల కాలపరిమితిలో కోర్సు పూర్తి చేయవలయును. తదుపరి అడ్మిషన్ రద్దు కాబడును.

బి) అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సు మూడు సంవత్సరములుండును. ప్రతి సంవత్సరములో రెండు సెమిస్టర్లు ఉండును. నాలుగు సంవత్సరముల కాలపరిమితిలో కోర్సు పూర్తి చేయవలయును. తదుపరి అడ్మిషన్ రద్దు కాబడును.

**9. పాఠ్యాంశములు మరియు భాష**

(i) చదవవలసిన కోర్సులు, సిలబసు, నిబంధనలు, విశ్వవిద్యాలయము నిర్ణయించిన విధంగా వుండును

(ii) వ్యవసాయం, విత్తన సాంకేతిక పరిజ్ఞానం మరియు సేంద్రీయ వ్యవసాయం కోర్సులు తెలుగు మీడియంలో మరియు అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సు ఇంగ్లీషు మీడియంలో బోధించబడును.

**10. హాస్టల్ వసతి**

ఈ కోర్సులో ప్రవేశము పొందిన వారికి హాస్టల్‌లో వసతి ఉన్నంత మేరకు మాత్రమే ఇవ్వబడును. బయట ఉండదలచినట్లయితే ప్రిన్సిపాల్ లేదా వైస్ ప్రిన్సిపాల్ గారి నుండి ముందుగా అనుమతి పొందాలి.

**11. అడ్మిషన్ జరిగే సమయంలో ఒరిజినల్ ధృవీకరణ పత్రాలను దాఖలు చేయాలి.**

అడ్మిషన్‌కై ఎంపిక చేయబడిన అభ్యర్థులు అడ్మిషన్ సమయంలో ఈ క్రింది ధృవీకరణ పత్రాలను దాఖలు చేయాలి.

a. గ్రామీణ ప్రాంతంలో చదివిన ధృవీకరణ పత్రము (Non-Municipal Area study certificate) (Form-I)
b. బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (S.S.C.) వారు జారీ చేసిన ఉత్తీర్ణత పత్రము (SSC/Equivalent pass certificate)
c. చదివిన స్కూలు నుండి ధృవీకరణ పత్రము (Study/Bonafide Certificate)
d. బదిలీ సర్టిఫికెట్ (Transfer Certificate)
e. అభ్యర్థులు బి.సి., ఎస్.సి. లేక ఎస్.టి. తరగతులకు చెందిన వారైతే కుల ధృవీకరణ పత్రము (Social status certificate)
f. స్వాభావికమైన అంగవైకల్యము (PH) కలవారైతే ఆ ధృవీకరణ పత్రము (Physically Challenged certificate)
g. CAP certificate
h. ఎన్.సి.సి.లో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రము (NCC certificate)
i. క్రీడలలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం **(రాష్ట్ర / జాతీయ / అంతర్జాతీయ స్థాయి మాత్రమే)** (Sports certificate of state /National/ International levels only)

12. అన్ని అడ్మిషన్లు తాత్కాలికంగా పరిగణించి, తదుపరి పరిశీలన చేస్తారు. ఏ సమయంలోనైనా అభ్యర్థుల తల్లిదండ్రులు / భర్త / సంరక్షకుడు ఇచ్చిన సమాచారం సరికాదని గానీ లేక తప్పుడు సమాచారం అని లేదా, నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నదని తేలిన ఎడల అట్టి విద్యార్థుల అడ్మిషన్లు రద్దుచేయబడును మరియు చట్టపరమైన చర్యలు తిసుకొనబడును.

13. అవసరమైన ధృవీకరణ పత్రాలను జతపరచని ఎడల దరఖాస్తు ఫారాలు నిరాకరించబడును

14. ర్యాగింగ్ (తోటి విద్యార్థులను అవమానించడం, బాధించడం వగైరా) నేరము మరియు నిషేధము. దీనికి పాల్పడిన వారు శిక్షర్హులగుదురు, శిక్షణ సంస్థ నుండి విద్యార్థిని నిషేధించడము గాని, తాత్కాలికముగా సంస్థ నుండి గాని తరగతుల నుండి గాని, నిషేధించడముగాని లేక పబ్లిక్ అపాలజీతో కూడిన జరిమానా గాని ఉండును. స్కాలర్‌షిప్, ఇతర వసతులు జారీచేయకుండుట, ఏదైనా సంఘటనలో పాల్గొననివ్వకపోవడం, పరీక్ష ఫలితములు ఆపుచేయడం, హాస్టలు నుండి గానీ, మెస్ నుండి గానీ తాత్కాలికంగా గానీ, శాశ్వతముగా గానీ నిషేధము వంటివి కూడ ఉండును.

15. ప్రకటన (నోటీస్) ఇవ్వకుండ నిబంధనలను మార్చడం కానీ, రద్దు చేయటం కానీ చేసే అధికారము విశ్వవిద్యాలయానికి రిజర్వు చేయబడినది.

**గమనిక:**

- తెలంగాణా ప్రభుత్వ నియమ నిబంధనలను ఎప్పటికప్పుడు అమలు చేయబడును.
- ఫీజు ఒకసారి చెల్లించిన తరువాత తిరిగి వాపసు ఇవ్వబడదు. ఒకవేల అభ్యర్థి తన అడ్మిషన్‌ను రద్దు చేసుకున్న యెడల cancellation ఫీజు కూడా చెల్లించవలెను.
- అభ్యర్థి కౌన్సిలింగ్‌కు తన సొంత ఖర్చులతో హాజరు కావాలి.
- తల్లి కాని, తండ్రి కాని లేక సంరక్షకుడు కాని అభ్యర్థితో కౌన్సిలింగ్‌కు హాజరు కావచ్చును.
- కౌన్సిలింగ్‌లో సీటు లభ్యమయితే వెంటనే ఫీజు మరియు ఒరిజినల్ సర్టిఫికెట్స్ సమర్పించాలి.
- డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించటంలో ఈ విశ్వవిద్యాలయం ఎలాంటి హామీ / అభయం ఇవ్వదు

- కౌన్సిలింగ్‌కు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో పొందుపరచబడును. అభ్యర్ధులు వెబ్‌సైట్ సమాచారము ప్రకారముగా కౌన్సిలింగ్‌కు హాజరు కావలయును.
- వివిధ దశలకు సంభందించిన కౌన్సిలింగ్ సమాచారము అభ్యర్ధి ధరఖాస్తులో పొందుపరిచిన మొబైల్ నంబర్‌కు మాత్రమే **SMS** పంపించబడును. మొబైల్ నెట్‌వర్క్ పరిధిలో లేకపోవడము లేదా Switchoffచెయడం మెదలైన కారణాలవలన అభ్యర్ధికి సమాచారము చేరకపోవడానికి విశ్వవిద్యాలయం భాధ్యత వహించదు.
- NCC,Sports,Defence,PHకోటాలలోని సీట్ల భర్తీ ఆయా విభాగముల అధికారుల సమక్షంలో మరియు వారు నిర్ధారించిన priorities మరియు మెరిట్ ప్రకారముగా అభ్యర్ధుల ఎంపిక జరుపబడును. ఈ విషయంలో విశ్వవిద్యాలయ పాత్ర ఉండదు
- ఆన్‌లైన్‌లో ధరఖాస్తు పత్రము సమర్పించినంత మాత్రాన సీట్లు పొందినట్లుగా భావించరాదు.

ఎస్. సుధీర్ కుమార్
రిజిస్ట్రార్